ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -30 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 17 మే 2026


## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్



**హైదరాబాద్, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్‌లతో మిగతా2లో...

# పేదరికం లేని సమాజామే లక్ష్యం

### స్వచ్ఛత మన జీవితోల భాగం కావాలి -ఎక్కువమంది పిల్లలే మనకు సంపద

### స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**శ్రీకాకుళం, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):** పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంద్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంద్ర- స్వర్ణాంధ్రతోమిగతా2లో...



## జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

- ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన
- సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):**దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెస్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత మిగతా2లో...



## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

**న్యూఢిల్లీ, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):**సెమీకండక్టర్ల విషయం లో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని నరేంద్ర మోదీ అన్నారు. మిగతా2లో...

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం.. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

### - మోడీని డిమాండ్ చేసిన రాహుల్



**న్యూఢిల్లీ, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.

మిగతా2లో...

## 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

### - ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం




**విజయవాడ, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):** మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదేశాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీమిగతా2లో...

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి: జగన్

**అమరావతి, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):**
కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు.వైసీపీ పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం మిగతా2లో...



## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి

**హైదరాబాద్, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు మిగతా2లో...



## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

- నైజీరియాతో కలిసి అంతమొందించిన అమెరికా
- మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రంప్ ప్రకటన



2లో

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి: జగన్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025-26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం అంచనాల కంటే దాదాపు రూ. 13,667 కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం 'సంపద సృష్టి' అని ఎలా పిలుస్తుందని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)



అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు.

2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 200 2లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండా లన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయ న్నా రు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశం లోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవు తున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపి స్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతు న్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగ య్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుం బ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవా రమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారత దేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.



# పేదరికం లేని సమాజామే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా : సీజేఐ సూర్యకాంత్



**న్యూఢిల్లీ, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):**కొందరిని తాను పరాన్నజీవులుగాలేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా (వీవఽఋ), సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరిం చారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడి యాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

**వాషింగ్టన్, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):** ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాల న్నారు. 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదే విధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్య ంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎలాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎలాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
ఆదివారం 17 మే 2026

## కల్లూరు అర్బన్ 16వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను కోరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి





**కల్లూరు ప్రతినిధి, మే 16(రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కల్లూరు అర్బన్ 16 వార్డులలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వార్డులో పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీలు సరిగా లేక మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పనిచేయని వీధి లైట్లను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కమిషనర్‌ను కోరారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి...

**దేవనకొండ మే 16 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మేజర్ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు....

శనివారం నాడు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాల కొరకు స్థానిక అయ్యప్ప స్వామి గుడి ఆవరణ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ తమ జీవితాన్ని ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల అధికారుల వివక్ష తగదని గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికుడికి కనీస వేతనాలు 21 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వివిధ




ప్రభుత్వ సంస్థల్లో ఏజెన్సీల ద్వారా, థర్డ్ పార్టీ ద్వారా, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ప్రతి ఉద్యోగికి కనీస వేతనాలు తప్పకుండా అమలు చేయాలని సుప్రీంకోర్టు నిర్దేశించిన స్థానిక అధికారులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని కనీస వేతనం 21వేలు అదేవిధంగా పిఎఫ్ సౌకర్యము, గ్రూప్ ఇన్సూరెన్స్ యూనిఫామ్ సభ్యులు బట్టలు చెప్పులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్ ఇస్తామన్న హామీలు కూడా అధికారులు నెరవేర్చడం లేదని విమర్శించారు ప్రభుత్వం మరియు అధికారుల చిన్నచూపుకు, నిరంకుశ వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామని వారు తెలిపారు భవిష్యత్తులో మా ఆందోళన తీవ్రతమవుతుందని పేర్కొన్నారు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అందరికీ కనీస వేతనాలు ఇతర సదుపాయాలు వచ్చేటట్లు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు , అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో గారికి, డిప్యూటీ ఎంపీడీవో గారికి, దేవనకొండ పంచాయతీ కార్యదర్శు గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఇనాయతుల్లా, రామాంజనేయులు, దేవా, రంగస్వామి, నరేష్, షఫీ, ప్రశాంత్ రాముడు బద్రి రాముడు ,రంగస్వామి మూకీ, అరవిందు ,రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఉయ్యాలవాడగ్రామం నందు బడి పిలుస్తుంది కార్యక్రమం

### ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరిని ప్రభుత్వ పాఠశాలో చేర్పించాలి

### మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్

**ఓర్వకల్లు ప్రతినిధి, మే 16(రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామం నందు బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్ , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదమ్మ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదమ్మ , పి రేణుకా దేవి,హసీనా బేగం మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా MEO ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అనగా మధ్యాహ్నం భోజనం పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, నోటు పుస్తకాలు మొదలగునవి ఉచితంగా అందజేస్తున్నారని తెలియజేయడం జరిగింది.



## మానవత్వం చాటిన జిల్లా పాస్టర్స్ సంఘం

### వైద్య చికిత్సకు రూ.10,100 ఆర్థిక సహాయం అందజేత

**అనంతపురం ప్రతినిధి, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
అనారోగ్యంతో చికిత్స పొందుతున్న అసోసియేషన్ సభ్యుడు పాస్టర్ చార్లెస్ నాయక్ సతీమణికి అనంతపురం డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మానవతా దృక్పథంతో సహాయం అందించారు. శనివారం అనంతపురంలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను జిల్లా అధ్యక్షుడు పాస్టర్ రెడ్డి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి. మార్క్, సెక్రటరీ పాస్టర్ జి.ఆర్. ఆనంద్, ట్రెజరర్ పాస్టర్ కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాస్టర్ శాంత వర్ధన్, పాస్టర్ లాబాన్ తదితరులు పరామర్శించారు. అనంతరం చికిత్స పొందుతున్న ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని వారు వైద్యులను కోరారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు అసోసియేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం వైద్య ఖర్చుల కోసం రూ.10,100 ఆర్థిక



సహాయాన్ని అందజేశారు.

**ఇబ్బందుల సమయంలో తోడుగా నిలబడటం మానవత్వం**

ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సేవా మార్గంలో నడిచే పాస్టర్ల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు వచ్చిన సమయంలో తోడుగా నిలబడటం ద్వారా సమాజంలో మానవత్వ విలువలు పెరుగుతాయి అని పేర్కొన్నారు.అలాగే జిల్లాలోని పాస్టర్ల సంక్షేమం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సభ్యులకు ఆర్థిక, ఆధ్యాత్మిక, మానసిక పరమైన సహకారం అందించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం సహచర పాస్టర్లకు అవసర సమయంలో అండగా నిలవాలని నాయకుల పేర్కొన్నారు. చికిత్స కోసం ఆసుపత్రిలో ఉన్న కుటుంబానికి అసోసియేషన్ అందించిన సహాయం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి. మార్క్, సెక్రటరీ పాస్టర్ జి.ఆర్. ఆనంద్, ట్రెజరర్ పాస్టర్ కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాస్టర్ శాంత వర్ధన్, పాస్టర్ లాబాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు పట్టణానికి తాగునీరు విడుదల

### కోడుమూరు టిడిపి కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు

**కోడుమూరు ప్రతినిధి, మే 16(రిపబ్లిక్ న్యూస్)**
కోడుమూరు పట్టణంలోని స్థానిక ప్రజలు గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నరు అని తెలుసుకున్న కోడుమూరు పట్టణ టిడిపి నాయకులు ఈ సమస్యను కేడిసిసి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి కి మరియు కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది సమస్య విన్న వెంటనే స్పందించి వెంటనే కర్నూలు ఎస్పీకి మరియు కలెక్టర్ కి తెలియపరచి ఈరోజు అనగా మే 16 శనివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు నీరు విడుదల చెయ్యమని ఆదేశాలు వచ్చాయి. కావున కోడుమూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి వారి నీటి సమస్యలను విన్న వెంటనే జిడిపి రైట్ కెనాల్ నుండి 40 నుండి 50 క్యూసెక్కుల నీటిని పది రోజులు వదలమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కావున కోడుమూరు పట్టణ ప్రజలు త్రాగునీటి సమస్యపై ఎటువంటి ఆందోళన చెందకూడదని తెలియజేస్తూ కోడుమూరు టీడీపీ నాయకులు అలాగే కోడుమూరు పట్టణ ప్రజల తరుపున,విష్ణువర్ధన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నాయకులు జిడిపి చైర్మన్ కేఈ మల్లికార్జున గౌడ్ కోడుమూరు టిడిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గోపాల్ నాయుడు బలరాం నిహార్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాలకు అండగా వైసీపీ నాయకులు ఎర్రగోటి అంజి వాల్మీకి

### రెండు కుటుంబాలకు రూ.15 వేల ఆర్థిక సాయం అందజేత

**దేవనకొండ, మే 16 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
దేవనకొండ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలకు వైసీపీ మండల నాయకులు ఎర్రగోటి అంజి వాల్మీకి (జచీ) ఆర్థిక సహాయం అందజేశారు.బాధిత కుటుంబాలను పరామర్శించి తమ వంతు సహాయాన్నిప్రకటించారు.మొదటగా బోయ తిప్పన్న మృతి విషయం తెలుసుకున్న ఎర్రగోటి అంజి, వారి నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తిప్పన్న కుటుంబానికి రూ.10,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం దేవనకొండ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివసించే మాదిగ కోతక్క అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు.మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.కోతక్కకుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎర్రగోటి అంజి పేర్కొన్నారు.పేద కుటుంబాలు ధైర్యం కోల్పోవద్దని సూచించారు.సమాజ సేవే తన లక్ష్యమని తెలిపారు.బాధిత కుటుంబాలకు వైసీపీ



నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఎర్రగోటి అంజి చేసిన సహాయాన్ని అభినందించారు.అవసర సమయంలో ముందుకు వచ్చి చేయూత నివ్వడం అభినందనీయమనిపేర్కొన్నారు.మానవత్వాన్ని చాటే విధంగా ఆయన వ్యవహరించారని గ్రామ పెద్దలు కొనియాడారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కూడా తగిన సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.బంగి బద్రి తదితరులు హాజరై



కుటుంబ సభ్యులను పరామర్శించారు.
గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.మృతుల కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారినికలచివేశాయి.పరిచయస్తులుబంధువులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చినివాళులర్పించారు.మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకున్నారు.
సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ఎర్రగోటి అంజికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.ఈఘటనలు స్థానికంగాచర్చనీయాంశమయ్యాయి.

## పెంచిన పెట్రోల్, డీజిల్, సి.ఎన్.జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలి..

### సిపిఐ ఆధ్వర్యంలో ఆటోను తాళ్లతో లాగుతూ నిరసన,రాస్తారోకో..







**దేవనకొండ మే 16 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ కార్యాలయం నుండి ఆటోలను తాళ్లతో లాగుతూ స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరో మాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. నేటి ఉదయం నుండి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేస్తూ, తక్షణమే అమలయ్యేలా ప్రకటన చేసిందన్నారు.ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2లు పెరిగాయన్నారు. ఇటీవలనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపింది. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క, పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల రవాణారంగంపై పడి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదముందన్నారు. ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయి. నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అసలే అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరమవుతుందన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పేదల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయి. పెట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వదలిపెట్టి, ప్రజలపై భారాలు మోపడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పాలన సాగించడం విచారకరం. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తున్నామన్నారు. భవిష్యత్తు లో సిపిఐ చేపట్టే నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత విధానాలు, చర్యలను నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు వై శేఖర్ రవి రామాంజనేయులు కండప్ప బాలాజీ నరసింహులు బజారి భాస్కర్ వీరాంజనేయులు శంకర్ ఆటో కార్మికులు రాజన్న బాబు అబ్దుల్లా రసీదు లక్ష్మణస్వామి విజయ్ కోదండ తదితరులు పాల్గొన్నారు.

## సిగిలి తిప్పన్న కుటుంబానికి రూ.8 వేల ఆర్థిక సాయం

### జనసేన నాయకుల పరామర్శ

**దేవనకొండ,**
**మే 16(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ మండల కేంద్రంలోని నగిరి వీధికి చెందిన సిగిలి తిప్పన్న అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది.
విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.సిగిలి తిప్పన్న మృతదేహానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.



ఈ సందర్భంగా బాధితకుటుంబానికి రూ.8,000 ఆర్థిక సాయం అందజేశారు.సమాజంలో ఇలాంటి సమయంలో పరస్పరం అండగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు.పేద కుటుంబాలకు సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనమన్నారు.జనసేన వీర మహిళ, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయ సరోజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే జనసేన నాయకులు ఏ ఉచ్చురప్ప, ఊసల రామాంజనేయులు, పరమేష్ తదితరులు హాజరయ్యారు.మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.గ్రామస్తులు కూడా తిప్పన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.పరిచయస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళు లర్పించారు.సిగిలి తిప్పన్న మంచి మనసున్న వ్యక్తిగా స్థానికులు గుర్తు చేసుకున్నారు.ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని వేడుకున్నారు.
ఈ ఘటనతో నగిరి వీధిలో విషాద వాతావరణం నెలకొంది.

# బుగ్గన మధుసూదన రెడ్డి, సామాజిక విశ్లేషకుడు 51వ పుట్టినరోజు శుభాకాంక్షలు



**బేతంచెర్ల ప్రతినిధి, మే 16(రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్లబుగ్గన మధుసూదన రెడ్డి సామాజిక విశ్లేషకుడు,51వ పుట్టినరోజు శుభాకాంక్షలుమన వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను ఎల్లప్పుడూ మీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో సునాయాసంగా కలిసిపోయే స్వచ్ఛమైన మనసున్న మనిషి కవిరాజు గా రాజకీయ విశ్లేషునిగా మన వైఎస్ఆర్సీపీ పార్టీని సోషల్ మీడియా ను కాపు కాస్తున్న మీకు జన్మదిన శుభాకాంక్షలు మీలా అందరూ ఉండాలని కోరుకుంటూ మీ అభిమానులు మీరు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు

# కుందుర్పి జెడ్పీటీసీ రాధాస్వామి మృతి

## నివాళులర్పించిన జడ్పీ చైర్పర్సన్



**అనంతపురం / కుందుర్పి క్రైమ్, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతూ కుందుర్పి మండల జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ శనివారం కుందుర్పిలోని రాధాస్వామి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమె, రాధాస్వామి మృతి ప్రజాప్రతినిధుల వర్గానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ ఉద్యోగులను సైతం ఎంతో ఆప్యాయంగా పలకరించే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కంబదూరు జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమామహేశ్వర నాయుడు, మాజీ సర్పంచులు, ఎంపీపీలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధన





**గుత్తి మే 16: రిపబ్లిక్ న్యూస్** గుత్తి మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రామచంద్ర మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధన అందుతుందన్నారు. మధ్యాహ్న భోజనం, ఉచిత విద్యా కానుక, క్రీడలు, విద్య విధానాలతో ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులకు బోధన ఉంటుందన్నారు.

**స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర :** పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' నిర్వహిస్తోంది ఈ రోజున గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు ప్రజలు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రపరుస్తారు వ్యర్థాల నిర్వహణ: ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరిస్తున్నారు వీటిని శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు విజన్ 2047 సుస్థిర అభివృద్ధి మరియు పరిశుభ్రతను ప్రాతిపదికగా చేసుకుని, 2047 నాటికి రాష్ట్రాన్ని ఆర్థికంగా మరియు పర్యావరణపరంగా అగ్రస్థానంలో నిలపడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి,మాజీ డీలర్ రామాంజనేయులు, సీతారాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్ద రాయుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సత్య ప్రమాణాలతో కిటకిటలాడిన రాజనాలబండ



**చౌడేపల్లి ప్రతినిధి మే 16 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని సత్యప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ శనివారం భక్తులతో కిటకిటలాడింది. అమావాస్య సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి బండపై కొలువై ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ నరసింహస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తజనంతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రాజనాలబండపై జరిగే సత్యప్రమాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని భక్తులు పేర్కొన్నారు. వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి సమస్యలు వంటి విషయాల్లో నిజానిజాలు వెలుగులోకి రావాలనే నమ్మకంతో ఇక్కడ సత్యప్రమాణాలు చేస్తుంటారు. శనివారం కూడా పలువురు భక్తులు సత్యప్రమాణాలు చేయగా, మరికొందరు పెద్దల సమక్షంలో చర్చలు జరిపి నిర్ణయం తీసుకునేందుకు వాయిదా వేసుకుని వెళ్లినట్లు తెలిసింది.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది తాగునీరు, క్యూలైన్లు, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు టిటిడి అధికారులు తెలిపారు.

# ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్2026'

## రెండు రోజుల శిక్షణ శిబిరానికి భారీగా హాజరైన కార్యకర్తలు

## సంస్థాగత బలోపేతమే లక్ష్యం : నాయకుల పిలుపు

**అనంతపురం సంక్షేమం, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, ప్రజా కార్యక్రమాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్2026" కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మే 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్ర స్థాయి బీజేపీ ప్రముఖులు పాల్గొని కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సంస్థాగత నిర్మాణంపై దిశానిర్దేశం చేశారు.

**పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో పని చేయాలి**

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని పేర్కొన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా దేశ ప్రయోజనాల కోసం పనిచేసే కార్యకర్తల బలం బీజేపీకి ప్రత్యేక గుర్తింపును



తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండటానికి కార్యకర్తల కృషే కారణమని తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల్లో విశ్వాసం పెంపొందించుకోవాలని కార్యకర్తలకు సూచించారు.
అనంతరం రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు అంకల్ రెడ్డి, ప్రశిక్షణ రాయలసీమ ఇన్చార్జ్ గాలి పుష్పలత, సాయి భరత్ తదితరులు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు దేశ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి, స్టేట్ సెల్స్ కన్వీనర్ కణంపల్లి





చిరంజీవిరెడ్డి, రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రత్నమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి, యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్, దేవిరెడ్డి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరం జిల్లాలో బీజేపీ సంస్థాగత బలోపేతానికి దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోబోటిక్స్ మూడు రోజుల శిక్షణకు విశేష స్పందన

## పేద విద్యార్థులను సాంకేతికంగా తీర్చి దిద్దటమే లక్ష్యం - సొసైటీ చైర్మన్ మన్నే కుమార్

**బండి ఆత్మ కూరు, మే 16, (రిపబ్లిక్ న్యూస్ ):-**
బండి ఆత్మకూరు మండలం, ఏ.కోడూరు గ్రామంలోని పేద విద్యార్థుల భవిష్యత్తును సాంకేతికంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎంపవర్మెంట్ సొసైటీ' నిర్వహించిన మూడు రోజుల రోబోటిక్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ అత్యంత విజయవంతంగా ముగిసిందనీ సొసైటీ చైర్మన్ మన్నె కుమార్ తెలిపారు. రోబోటిక్ మూడు రోజుల శిక్షణా గ్రామంలోని విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందనీ ఆయన సంతోషం వ్యక్తం చేశారు.
మూడు రోజుల శిక్షణలో భాగంగా సాంకేతిక నిపుణులు హెచ్. నయీమ్ ఉన్నీస, ఎం.సరస్వతమ్మ , ఎస్. ఆస్మా, ఎన్.ఖలీమున్నీసా, కె.మేరీ విజయ, కె.సత్య శైలజ, ఎం.థామస్ సునీల్, ఐ.కృపరాజులు విద్యార్థులకు అత్యాధునిక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు 'ఫన్ లింకర్ కిట్స్' 'కనెక్టర్స్' సహాయంతో ప్రాథమిక సాంకేతికతను నేర్పించారు. తర్వాత రెక్టిలీనియర్ మోషన్ (సరళ రేఖీయ చలనం), సర్క్యులర్ మోషన్ (వృత్తాకార చలనం), రొటేషనల్ మోషన్ (భ్రమణ చలనం), పీరియాడిక్ మోషన్ (ఆవర్తన చలనం) మరియు వివిధ మెకానిజమ్స్ (యంత్రాంగాలు) గురించి వివరించారు.చివరి రోజు శనివారం ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ కిట్లు, రెసిస్టర్లు, సెన్సార్లు, యూఎస్బీ కేబుల్స్ మరియు ఎల్ఈడీ (లేడ్)ల పనితీరుపై విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు.
కార్యక్రమం ముగింపు సందర్భంగా 'ఐకాన్ ఇ-లెర్నింగ్ ఇంగ్లీష్ స్కూల్' ప్రిన్సిపాల్ సౌజన్య ముఖ్య అతిథిగా విచ్చేసి రోబోటిక్ ఉచిత శిబిరాన్ని సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను



ఆయన అభినందించారు. మూడు రోజుల శిక్షణలో చురుగ్గా పాల్గొని వారు నేర్చుకున్న అంశాలపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. గ్రామీణ విద్యార్థుల సాధికారతకై ఐకాన్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు చూపిన అంకితభావానికి, శ్రద్ధకు గుర్తింపుగా మాజీ సర్పంచ్ మన్నే జ్ఞాన భరణం అభినందిస్తూ ఐకాన్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.
సొసైటీ చైర్మన్ కుమార్ మన్నే క్యాంప్కు హాజరై ఆధునిక నైపుణ్యాలను నేర్చుకున్న పిల్లలందరినీ అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకారం అందించిన నంద్యాల రాఫా హాస్పిటల్స్ డాక్టర్ సుకుమార్ కు సొసైటీ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చూసుకుని, క్యాంప్ విజయవంతం కావడానికి ముఖ్య భూమిక పోషించిన పెరుమాళ్ళ నాగరాజు (ఎక్స్-ఆర్మీ) ను సొసైటీ ప్రత్యేక అభినందనలు తెలిపింది. తమ పిల్లల



కోసం ఇలాంటి అద్భుతమైన సాంకేతిక శిక్షణను గ్రామానికి తీసుకువచ్చినందుకు ఏ.కోడూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గతంలోనూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంపవర్ మెంట్ సొసైటీ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి ఏడాది వేసవికాలంలో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని గ్రామంలోని విద్యార్థులకు పలు అంశాలపై వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించేందుకు తగిన ప్రోత్సాహంగా బహుమతులు అందజేసి వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నారు. వీటితోపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి హ్యాండ్ రైటింగ్ వంటి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి తమ వంతు బాధ్యతగా సమాజ హితం కోసం పాటుపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణపై కఠిన చర్యలు తప్పవు

## జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ హెచ్చరిక

**అనంతపురం క్రైమ్, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
కడుపులో ఆడబిడ్డ అని తెలిసిన వెంటనే అబార్షన్ పేరుతో గర్భస్థ శిశువులను హతమార్చే ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ కమిటీ నిర్ణయించింది. అనుమానిత స్కానింగ్ సెంటర్లు, నిందితులపై ముమ్మర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించింది. జిల్లా ఇన్చార్జ్ డీఎంహెచ్ఓ సి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిల్లా వైద్యాధికార కార్యాలయంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.

**మూఢనమ్మకాలు లింగ వివక్షకు ప్రధాన కారణం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం1994 అమలులో భాగంగా జిల్లాలో పలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, వివరాలు అడగడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో మొదటి తప్పిదానికే మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.
సమాజంలో ఇంకా కొనసాగుతున్న వరకట్నం, ఆడపిల్ల భారం అనే భావన, మగపిల్లలే వంశోద్ధారకులు అనే మూఢనమ్మకాలు లింగ వివక్షకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఈ దృక్పథం మారకపోతే భ్రూణహత్యలను పూర్తిగా అరికట్టడం కష్టమని అభిప్రాయపడ్డారు.
ఆరోగ్య కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహన




కల్పించాలని, గర్భిణీల కుటుంబ సభ్యుల్లో ఉన్న అపోహలను తొలగించేలా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన పెంచాలని అధికారులకు ఆదేశించారు.

**సమాచారం ఇచ్చే ఫిర్యాదుదారులకు భారీ నగదు బహుమతులు**

ఆర్డీటీ హెల్త్ డైరెక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ రాబోయే తరాల్లో లింగ వివక్ష నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, స్క్రిప్ట్ రచన పోటీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ లింగ నిర్ధారణ నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను గుర్తించేందుకు పొరుగు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఇద్దరు కంటే ఎక్కువ ఆడపిల్లలు ఉండి మళ్లీ గర్భవతులైన మహిళలపై ప్రత్యేక నిఘా అవసరమన్నారు. పిడియాట్రిషన్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిందితులపై సమాచారం ఇచ్చే ఫిర్యాదుదారులకు భారీ నగదు బహుమతులు ప్రకటించాలని సూచించారు. పలువురు సభ్యులు ఈ ప్రతిపాదనకు మద్దతు తెలిపారు.
ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీతామాలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, పథాలజిస్ట్ భవాని, డెమో నాగరాజు, న్యాయ సలహాదారు ఆశారాణి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు వేణుగోపాల్, గంగాధర్, విజయ్ భాస్కర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచలింగాల టోల్‌గేట్ వద్ద బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర ప్రారంభం

**రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ డా. ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశం**










**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 16)**
కర్నూలు జిల్లా పంచలింగాల టోల్‌గేట్ వద్ద నిర్వహించిన బ్లాక్ స్పాట్స్ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర బస్సును జెండా ఊపి ప్రారంభించారు.
అనంతరం పంచలింగాల టోల్‌గేట్ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై పోలీసు శాఖ మరియు హైవే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.
రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రమాదాలకు దారితీసే అంశాలను తక్షణమే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ నియంత్రణ చర్యలు, సరైన లైటింగ్, రహదారి గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు.
ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు జిల్లాలో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్..

## “ఆపరేషన్ వజ్రప్రహార్”లో భారీ తనిఖీలు

**40 వాహనాలు స్వాధీనం.. -90 మద్యం సీసాలు, సారాయి ప్యాకెట్లు పట్టివేత - డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యమన్న పోలీసులు**









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 16)**
జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం “ఆపరేషన్ వజ్రప్రహార్”లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ ఐజీ అకే రవి కృష్ణ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో అన్ని పోలీసు సబ్‌డివిజన్‌ల పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టారు.
పత్తికొండ సబ్‌డివిజన్‌లోని వెల్దుర్తి గ్రామం, ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ నందవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కనకవీడు గ్రామం, ఆదోని సబ్‌డివిజన్ పెద్ద తుంబళం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్పగల్ గ్రామం, కర్నూలు సబ్‌డివిజన్‌లో వెంకన్నబావి, దిన్నెదేవరపాడు, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లు నిర్వహించారు.
ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 40 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 48 మద్యం సీసాలు, 42 సారాయి ప్యాకెట్లు కలిపి మొత్తం 90 మద్యం పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 162 మంది పోలీసులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ టీమ్‌లు పాల్గొని హాట్‌స్పాట్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా 500 ఇళ్లలో తనిఖీలు నిర్వహించగా, 2,500 మందిని పరిశీలించారు. అలాగే 120 వాహనాలను తనిఖీ చేశారు.
డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని పోలీసులు హెచ్చరించారు.
ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు, ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.
పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, కర్నూలు ఇన్‌చార్జి డీఎస్పీ ఉపేంద్ర బాబు, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ టీమ్‌లు, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ పైన పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్




**అనంతపురం / గుంతకల్లు, మే 16,( రిపబ్లిక్ న్యూస్ ):**
పెట్రోల్ డీజిల్ పైన పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేసింది. శనివారం గుంతకల్ పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ లీటర్ కు మూడు రూపాయల 24 పైసలు,డీజిల్ లీటరుకు మూడు రూపాయల 14 పైసలు కమర్షియల్ గ్యాస్ మీద 998 రూపాయలు పెంచడంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. దీనివలన నిత్యవసర వస్తువులు ధరలు మోటార్ రవాణా రంగం చార్జీలు భారీగా పెరిగి ప్రజల యొక్క కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటి అంతటికి కారణం మోడీ ప్రభుత్వం అసమర్థత , అవినీతి , కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాయడం వల్లే దేశం అప్పుల పాలై తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాలే వీటికి కారణం అని వీటిని పూర్తిగా వ్యతిరేకిస్తూ శనివారం పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

**మోడీ పరిపాలనలో రూ. 30 లక్షల కోట్ల నిలువు దోపిడీ**
ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రష్యా నుండి చౌకగా వస్తున్న ఆయిల్ ను కొనుగోలు చేయకుండా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు భయపడి పోయి వాణిజ్య ఒప్పందాలను, ఆయిల్ దిగుమతికి అమెరికాతో అంగీకరించడంతో అధిక ధరలను పెట్టి కొనుగోలు చేయడంతో ఆ భారమంతా దేశ ప్రజల మీద మోపడం జరిగిందన్నారు. అందులో భాగంగా మోడీ 12 సంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ద్వారా 30 లక్షల కోట్ల రూపాయలను ప్రజల నుండి నిలువు దోపిడీ చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు తగ్గిన తగ్గించకుండా కస్టమ్స్ సుంకం , వ్యవసాయ సెస్ , రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ అన్నీ కలిపి వసూలు చేయడం జరుగుతోందని మండిపడ్డారు.

**నరేంద్ర మోడీ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**
కమర్షియల్ గ్యాస్ ధరలను పెంచడంతో గ్యాస్ కు అధిక ధరలను చెల్లించలేక బ్లాక్ మార్కెట్లో గ్యాస్ ను కొనుగోలు చేయలేక హోటల్ రంగం పూర్తిగా కుదేలయ్యిందన్నారు. దీని వలన అనేకమంది పేదలు తమ ఉపాధిని పోగొట్టుకొని రోడ్డు పాలయ్యాయన్నారు. ప్రధాని హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మాట్లాడినప్పుడు దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని బంగారం కొనుగోలు కొంతకాలం మానుకోవాలని, వాహనాలను తిప్పకుండా ఇంధనాన్ని ఆదా చేయాలని పిలుపునివ్వడం అంటే మోడీ ఆర్థిక విధానాలు పూర్తి వైఫల్యం చెందినయని అంగీకరించడమే అవుతుందన్నారు.అందుకే మొదటి నుంచి మోడీ ఆర్థిక విధానాలను , పరిపాలనను వామపక్ష పార్టీలు మేధావులు ప్రతిపక్ష పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహిస్తూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి , జిలాన్ సత్తార్, పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ , సాయి ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షులు రామ్ దాస్, నారాయణ భాష మస్తాన్ నెట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రజా దర్బార్

## -ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్ మే 16:( రిపబ్లిక్ న్యూస్)**
గుంతకల్ పట్టణము నందు పార్టీ కార్యాలయం నందు శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ప్రజలు తమ అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.
ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు తమకు ఏదైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో తనకు తెలియజేస్తే మీ సమస్య పరిస్కారం చేస్తామని ఇక్కడే తీరే సమస్య అయితే వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు, దీర్ఘ కాలిక సమస్యలను పార్టీ ఆఫీస్ కి పంపడం జరుగుతుంది అని తెలిపారు.

**మినీ మహానాడు విజయవంతం చేద్దాం**
మినీ మహానాడు మన గుంతకల్లు నియోజకవర్గం లో 18,19,20 ఈ మూడు తేదీలలో ఏదో ఒక తేదీన ప్రకటించి మినీ మహానాడు నిర్వహించాలని గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్న ప్రతి పల్లె పట్టణాలలో వార్డులలో ఉండే తెలుగుదేశం కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో హాజరై మినీ మహానాడు ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు.

**సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**
ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం సరిగా లేక హాస్పిటల్లో చికిత్స తీసుకున్న వారికి పేదవారి కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు అలాగే గుంతకల్లు నియోజకవర్గం దాదాపు 76 మందికి గాను 30, 28,882 రూపాయల అందించడం జరిగినది అలాగే మన గుంతకల్ నియోజకవర్గం లో దాదాపుగా 828 మంది గాను 5 కోట్ల 16 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయం సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుంబానికి రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మడగలం.



**రైల్వే కోడూరు మే 16 రిపబ్లిక్ న్యూస్.**
వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ జాయింట్ సెక్రటరీగా మడగలం శ్రీనివాసులు ఎన్నికయ్యారు పుల్లంపేట గ్రామానికి చెందిన మడగలం శ్రీనివాసులు పార్టీలో చురుకుగా పనిచేయడం అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడటం ఆయనకి ఈ పదవి వరించింది, అధినేత ఆదేశాల మేరకు ఈ పదవి వరించిన సందర్భంగా మడగలం శ్రీనివాసులు మాట్లాడుతూ నాకు ఈ పదవి తగ్గడానికి కారణమైన వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి అలాగే రైల్వే కోడూరు వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు కి అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథరెడ్డికి, పుల్లంపేట మండల మాజీ అధ్యక్షుడు, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముద్దబాబురెడ్డికి వైఎస్ఆర్సిపి పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లంగంగిరెడ్డి కి నియోజకవర్గంలో వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి అన్ని విధాల శాయ శక్తుల నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.
గౌరవనీయులైన వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ, ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నన్ను పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు వినమ్రత, నమస్కారాలతోజగనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రైల్వే కోడూర్ నియోజకవర్గ ఇన్చార్జి, అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు గారికి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దలు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి గారికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ముద్దా బాబుల్ రెడ్డి, రైల్వే కోడూరు సీనియర్ నేత కొల్లం గంగిరెడ్డి గార్లకు, మరియు నియోజకవర్గం లోని అన్ని మండలాల కన్వీనర్లకు, పార్టీలోని వివిధ పదవుల్లో ఉన్నవారికి మనస్ఫూర్తిగా నమస్కారాలతో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. 2029 లో మన జగనన్న గారిని ముఖ్యమంత్రిగా చేసుకొనేందుకు నా శక్తి మేరకు అహర్నిశలు కృషి చేస్తాను.

# రైతు సౌకర్యాల అభివృద్ధికి మార్కెట్ కమిటీ కసరత్తు

## కొత్తచెరువు ఉప మార్కెట్ యార్డ్‌లో సర్వసభ్య సమావేశం





**శ్రీ సత్యసాయి / పుట్టపర్తి, మే 16,( రిపబ్లిక్ న్యూస్):**రైతు సౌకర్యాల అభివృద్ధికి మార్కెట్ కమిటీ కసరత్తునిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పూల శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి సర్వసభ్య సమావేశం శుక్రవారం కొత్తచెరువు ఉప మార్కెట్ యార్డ్‌లో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పూల శివప్రసాద్ అధ్యక్షతన, సెక్రటరీ ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రైతులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో భాగంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, అంతర్గత రోడ్ల అభివృద్ధి, రైతులు పంటలను ఆరబెట్టుకునేందుకు ప్రత్యేక ఫ్లాట్‌ఫారమ్ ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న గోదాం పైకప్పు నిర్మాణ పనులు తదితర అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారు. ఈ పనులకు మార్కెటింగ్ జేడీ, కమిషనర్ల స్థాయిలో అనుమతులు కొనసాగుతున్న నేపథ్యంలో, గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారంతో త్వరితగతిన అనుమతులు పొందేందుకు కమిటీ సభ్యులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ పూల శివప్రసాద్ కోరారు.అనంతరం కొత్తచెరువు మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నిజాంవలి, సురేష్, నంజప్ప, జయరాం నాయక్, మణికుమారి, పూల గోవర్ధన్, జయశ్రీ, హేమావతి సుధీర్, విజయ్ కుమార్‌తో పాటు మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

### వచ్చే వారంలో 10 వేల అడ్మిషన్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**నంద్యాల బ్యూరో, మే 16 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్లతో బడి పిలుస్తోంది కార్యక్రమం క్రింద అడ్మిషన్లు, ట్రాన్సిషన్ శాతం, రీ–అడ్మిషన్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫస్ట్ క్లాస్‌కు అర్హత ఉన్న 14,248 మంది చిన్నారుల్లో ప్రస్తుతం 7,615 మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇది 53.41 శాతమేనని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వారంలో కనీసం 10 వేల అడ్మిషన్లు పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందుతున్నప్పటికీ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల ఫలితాల విషయంలో ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను తరచూ తనిఖీ చేసి మౌలిక వసతులు పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

### దళితుల భూములకు రక్షణ కల్పించాలి: సీపీఐ డిమాండ్.



**రైల్వే కోడూరు మే 16 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లి మండలం ఎర్రగుంటకోట పంచాయతీ పరిధిలోని తిరుగుడుపల్లి దళిత గ్రామానికి చెందిన భూములను భూకబ్జాదారుల నుంచి రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ డిమాండ్ చేసింది. శనివారం ఎర్రగుంటకోట రెవెన్యూ సర్వే నంబర్ 1066లో ఉన్న 30 ఎకరాల భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించగా, సీపీఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, గ్రామ దళితులు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ, దాదాపు 10 సంవత్సరాల క్రితం ఈ భూమిలో 10 ఎకరాలను కొందరు అక్రమంగా ఆక్రమించి అరటి తోటలు వేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం మిగిలిన 20 ఎకరాలను కూడా రాజకీయ అండదండలతో కొందరు భూకబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

శనివారం తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో జేసీబీ యంత్రంతో భూమిని చదును చేస్తుండగా గ్రామస్తులు గమనించి సీపీఐ నాయకులకు సమాచారం ఇచ్చారని చెప్పారు. వెంటనే పార్టీ నాయకులు, తిరుగుడుపల్లి దళితులు కలిసి భూముల వద్దకు చేరుకుని భూకబ్జాదారులను అడ్డుకుని జేసీబీని అక్కడి నుంచి వెళ్లగొట్టారని తెలిపారు.

2017 సంవత్సరం నుంచి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భూపోరాటాల ఫలితంగా ఈ భూమిని అక్కడి దళిత కుటుంబాలకు ఇంటికి ఒక ఎకరా చొప్పున రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు కొందరు రాజకీయ నాయకుల అండతో దొంగ పత్రాలు సృష్టించి దళితుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

దళితులను బెదిరింపులకు గురిచేస్తున్న భూకబ్జాదారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని భూములను దళితులకే కేటాయించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఓబులవారిపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపట్టి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు కటారి గోపాల్, మోడీ శివయ్య, దార్ల నాగేశ్వరరావు, తలారి కన్నయ్య, గ్రామ దళితులు శంకరయ్య తదితర భూమి బాధితులు పాల్గొన్నారు.

# టి.జి.వి భవన్‌లో తలసేమియా కేంద్రానికి కోటి రూపాయల విరాళం ప్రకటించిన మంత్రి టి.జి. భరత్

### -రూ.25 లక్షల చెక్ అందజేత క్యాన్సర్ ఆసుపత్రికి "మైక్రోటామ్" పరికరం కోసం

### - రూ.9 లక్షల ఎంపీ నిధులు ప్రకటించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు










**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 16)**
కర్నూలు అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్త పేర్కొన్నారు. కర్నూలు బ్లడ్ బ్యాంక్ ఆవరణలో నిర్మించ తలపెట్టిన టి.జి. వెంకటేష్ భవన్‌లో తలసేమియా కేంద్ర నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.

దాదాపు రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ కేంద్రానికి టి.జి.వి గ్రూప్ తరఫున రూ.1 కోటి విరాళాన్ని ప్రకటించిన మంత్రి, అందులో భాగంగా తొలి విడతగా రూ.25 లక్షల చెక్కును రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశారు. మాజీ మంత్రి, మాజీ ఎంపీ టి.జి. వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కర్నూలు అభివృద్ధే తమ కుటుంబ లక్ష్యమని చెప్పారు. కళ్యాణ మండపాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, క్రీడా ప్రాంగణాలు, వైద్య సేవలు వంటి పలు ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి వైద్యసేవలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, అలాగే మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.60 కోట్ల వ్యయంతో నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిలిచే విధంగా కర్నూలులో తలసేమియా కేంద్రం ఏర్పాటు కావడం శుభపరిణామమని అన్నారు. ఈ కేంద్రం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే తలసేమియా బాధితులకు మెరుగైన సేవలు అందనున్నాయని చెప్పారు. రోగులకు నిరంతర రక్త మార్పిడి సదుపాయం ద్వారా వారి జీవనకాలం పెరుగుతుందని పేర్కొన్నారు.

అలాగే కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రికి అవసరమైన "మైక్రోటామ్" పరికరం కొనుగోలు కోసం రూ.9 లక్షల ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు.

డీఎంహెచ్‌వో కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం మహత్తర సేవ అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి మరియు వైద్యాధికారులు మాట్లాడుతూ తలసేమియా బాధితులకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, వైద్యాధికారులు డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ కుమారస్వామి రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# జగడాలకు దారి తీసిన జన గణన

### కకా వికలమైన గ్రామాలు, -మా రెవిన్యూ, పంచాయతీ ఏ దంటున్న మంగంపేట ప్రజలు.

**రైల్వే కోడూరు మే 16 రిపబ్లిక్ న్యూస్.**
ప్రపంచ చిత్రపటంలో పేరొందిన ముగ్గురాళ్ళ గనులున్న మంగంపేట గ్రామ పంచాయతీ నేడు కకావికలం అయ్యింది. ప్రభుత్వం చేపట్టిన జనగనన ఇంటింట సర్వే జగడానికి దారి తీసింది. ముందు మా రెవిన్యూ, గ్రామ పంచాయతీ ఏదని తేల్చిన తరువాత కకా వికలమైన మంగంపేట గ్రామ పంచాయతీ లో సర్వేలు నిర్వహించాలని అంతవరకు సర్వేలు చేస్తే అడ్డుకుంటామని సర్వేకు వెళ్లిన టీం ను స్థానికులు వెనక్కు పంపారు. దీంతో రెవిన్యూ, మండల స్థాయి అధికారులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఈ నెల 18కి జనగనన ఇంటింటి సర్వేలను పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. దీంతో అధికారులు చేసేదేమి లేక జిల్లా కలెక్టర్, ఆర్. డి. ఓ. లకు సమాచారం చేరవేశారు. ఏటా ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయాన్ని గడించి పెట్టే తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబుళవారిపల్లి మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ లలో అధికంగా చెప్పుకోబడిన మంగంపేట పంచాయతీ కి అధికారులు జనగనన సర్వే లో పంచాయతీ కి రూపురేకలు అడ్రస్ లే లేకుండా చేస్తున్నారన్నారు. ఇప్పటికే మంగంపేట పంచాయతీ గ్రామాలు నాలుగు పంచాయతీ లైన ముక్కవారిపల్లి, కోర్లకుంట, గోవిందం పల్లి,కొంత రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట రెవిన్యూ గ్రామ పంచాయతీ లలోకి చేరి పోయాయన్నారు. 2001నుంచి ప్రభుత్వం ఆధాయం కోసం గనులు విస్తరణ లో బాగంగా



పంచాయతీ ని డైంజర్ జోన్ కింద ప్రకటించి వారికున్న స్థిర, చారాస్థులను లాక్కొని అరా కోరా పరిహారం ఇచ్చి ఎక్కడెక్కడి గ్రామాలలోకి పంపించారు. ఇలా చేసి నేటికీ రెండున్నర దశబ్దాలు దాటిపోయింది. ప్రతి ఏటా ప్రతి కలెక్టర్ వచ్చినప్పుడంత మంగంపేట పంచాయతీ ని ఒకటి చేస్తాం నాలుగు రెవిన్యూ, పంచాయతీ గ్రామాల్లో ఉన్న వాటన్నింటిని మంగంపేట రెవిన్యూ, గ్రామ పంచాయతీ కిందికి మార్చి ఈ గ్రామాలున్న భూములను మంగంపేట రెవిన్యూ పంచాయతీ మ్యాపులో చూపి మండల మ్యాపును తయారు చేస్తామని చెబుతున్న మాటలు నీటిమీద రాతలు గానే మారాయని ప్రస్తుతం జరుగుతున్న సర్వే లో ఎదో కళ్ళబుల్లి మాటలు చెప్పి అధికారులు ప్రభుత్వం సర్వేలను పూర్తి చేసేందుకు చూడకుండా మంగంపేటకు ప్రపంచ స్థాయిలో ఉన్న పేరును పోగొట్టుకో కుండా మండలంలోని అన్ని పంచాయతీ లవలే మంగంపేట పంచాయతీ ని



నిలిపి ఆ తర్వాత సర్వే చేయాలని సర్వే ని అడ్డుకొని వ్యతిరేకించడమే కాకుండా ప్రదేయపడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆర్డిఓ రామ్మోహన్ మంగంపేట గ్రామాన్ని సందర్శించడం జరిగినది, మయంపేట పంచాయతీ గ్రామ ప్రజల వినతులను సానుకూలంగా విన్న ఆర్డిఓ రామ్మోహన్ స్పందిస్తూ మీ గ్రామానికి ఎలాంటి అన్యాయం జరగనివ్వనని నీ మనవడు దెబ్బతినకుండా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ యామినీ రెడ్డి,, పిఓపిఆర్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి, ఎం డి ఓ ఎంవిఎన్ రాజేందర్, ఇ ఓ పి ఆర్ డి రామ్మోహన్ రెడ్డి పంచాయతీ అధికారులు రంగంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంధన భారం మోపుతున్న కేంద్రం

### ధరల పెంపుపై యం.యం.డి.ఇమామ్ మండిపాటు

**అనంతపురం సంక్షేమం, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
పెట్రోల్ డీజిల్ పై ధరల భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు యం.యం.డి.ఇమామ్ మండిపడ్డాడు. ఈ సందర్భంగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, డిసిసి అధ్యక్షుడు వై మధు సూధన్ రెడ్డి ఆదేశాలతో అనంతపురం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

**డబుల్ ఇంజన్ సర్కార్లు కేంద్ర, రాష్ట్రాల్లో ప్రజలకు ఘోర అన్యాయం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే ఎన్డీయే ప్రభుత్వం ఉన్న పళంగా డీజల్, పెట్రోల్ ధరలు పెంచడం పై ప్రజలను దగా చేయడమే నని అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు యం.యం.డి.ఇమామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లీటర్ డీజిల్ పెట్రోల్ పై పెంచిన రూ.3 రూపాయలను ప్రజల మీద భారం వేయకుండా చమురు కంపెనీలే తిరిగి చెల్లించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలన్నారు. లాభం మీ జేబులో నష్టం ప్రజల మీద వేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం 90



శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుంది. అందుకే ప్రపంచ పరిస్థితులు నేరుగా మన జేబు పై ప్రభావం చూపుతున్నాయి. ప్రజల స్పందన ఇంధన ధరల పెంపు వల్ల కూరగాయల నుండి ఆటో ఛార్జీల వరకు ప్రతిది పెరుగుతుండంతో నిరుపేద కుటుంబాలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే దేశ ద్రవ్యోల్బణంతో జీవన వ్యయం ప్రజలను దహించేస్తోందన్నారు. బతుకు జీవుడా అంటున్న ప్రజల నెత్తిన మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతంగా పెంచి కేంద్రం మరో దగా చేసిందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, నిత్యం మాయ మాటలు చెప్పి ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్లు కేంద్ర, రాష్ట్రాల్లో ప్రజలకు ఘోర అన్యాయం చేస్తున్నాయన్నారు. సుమారు రూ.8 వేల కోట్ల రూపాయల అత్యంత విలాసవంతమైన విమానంలో ప్రయాణిస్తూ మోడీ విదేశాల్లో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా ప్రతి దేశంలో కూడా అత్యంత ఖరీదైన విలాసాలు, పర్యటనలు చేస్తూ కేవలం అదాని, అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఇంధనం ఆదా చేయాలి, బంగారు కొనుగోలు తగ్గించాలి అని సందేశాలు ఇస్తుంటే హాస్యస్పదంగా ఉందన్నారు. ధరలు పెరుగుదలతో దేశ ప్రజలు భయం భయంతో ప్రజలు వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అమెరికన్ డాలర్ కు ప్రతిగా రూపాయి విలువ అంతర్జాతీయ స్థాయిలో పూర్తిగా పతనమైందన్నారు. మరోవైపు నిరుద్యోగం, అశాంతి,హింస, ఉన్మాదం చేస్తున్న ఆర్ఎస్ఎస్ ఉగ్రమూకల ధాటికి సామాన్య ప్రజలు విలవిల్లాడుతున్నారన్నారు. దేశంలో ఓవైపు శాంతిభద్రతలు కరువై అశాంతి హింస విద్వేషం మతకలహాలను రేపుతున్నారని, మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తోందన్నారు. ఇప్పటికైనా (బిజెపి) ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న దరిద్రపు పాలనను దేశ ప్రజలు గమనించి మేలుకోవాలని పిలుపునిచ్చారు. పెంచిన లీటర్ డీజిల్, పెట్రోల్ ధరలను ఎన్డీయే ప్రభుత్వం వారి ఆలోచనలను వెనక్కు తీసుకుని వెంటనే చమురు ధరలను తగ్గించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ద్వారా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసుఫ్, బషీర్, సుధాకర్, జాకీర్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# నా వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేశారు

## : ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

**ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నారన్న వార్తలను ఖండించిన చైర్మన్ కొనకళ్ల**

**తన మాటలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆరోపణ**

**విద్యుత్తు బస్సుల ప్రైవేటీకరణ కేంద్ర ప్రభుత్వ విధానమని వెల్లడి**

**ప్రైవేటు సంస్థలు బస్సులు, డ్రైవర్లను సమకూరిస్తే ఆర్టీసీ కండక్టర్లను ఇస్తుందని వివరణ**

**మచిలీపట్నం, మే 16 :**
ఏపీఎస్‌ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, వాటిని నమ్మవద్దని సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు స్పష్టం చేశారు. ఈ ప్రచారంపై ఆయన శనివారం మచిలీపట్నంలో వివరణ ఇచ్చారు. తన మాటలను పూర్తిగా వినకుండా కొందరు వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కొనకళ్ల మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్తు బస్సుల ప్రైవేటీకరణ జరిగింది. నిర్వహణ కోసం ప్రైవేటు సంస్థలకు టెండర్లు పిలిచారు. ఆ సంస్థలే పెట్టుబడి, నిర్వహణ, డ్రైవర్లను చూసుకుంటాయి. ఆర్టీసీ కేవలం కండక్టర్లను మాత్రమే ఇస్తుంది. బస్సులకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లు, సబ్ స్టేషన్ల నిర్మాణానికి కేంద్రమే నిధులు కేటాయిస్తోంది" అని వివరించారు. మచిలీపట్నం బస్టాండులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రయాణికులతో మాట్లాడానని కొనకళ్ల తెలిపారు. ఆ సమయంలో, విద్యుత్తు బస్సులను పూర్తిగా ఆర్టీసీనే నిర్వహించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారని విలేకరులు ప్రస్తావించగా, దానికి తాను ఇచ్చిన సమాధానాన్ని వక్రీకరించారని అన్నారు. కేవలం విద్యుత్తు బస్సుల నిర్వహణ గురించి తాను మాట్లాడితే, మొత్తం ఆర్టీసీనే ప్రైవేటీకరణ చేస్తున్నట్లు చిత్రీకరించడం సరికాదని ఆయన హితవు పలికారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్



**శ్రీ సత్యసాయి / కదిరి, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి డిపో వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

**పెండింగ్ డీఏలను విడుదల చేసి పాత బకాయిలను చెల్లించాలి**

ఈ సందర్భంగా రీజనల్ నాయకులు జి.వై.వి. రావు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని కోరారు. నూతన పీఆర్సీ అమలు చేయడంతో పాటు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేసి పాత బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో ఆర్టీసీ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రీజనల్ సీవీపీ ఆర్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. రీజనల్ నాయకులు పి.శంకర్ మాట్లాడుతూ మహిళలకు "స్త్రీ శక్తి" పథకం ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే పథకం అమలులో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. కార్యక్రమానికి కె.దివాకర్ అధ్యక్షత వహించగా గ్యారేజీ నాయకులు అక్బర్ బాషా, పురుషోత్తం, శంకర్ నాయక్, డిపో నాయకులు రంగనాయకులు, సుధీంద్ర స్వామి, అనిల్ కుమార్, సీనియర్ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు. ట్రాఫిక్, గ్యారేజీ ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఉనికిని కాపాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## డెంగ్యూ తో జాగ్రత్త

### కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు





**చిప్పగిరి, మే, 16,( రిపబ్లిక్ న్యూస్)** డెంగ్యూ తో జాగ్రత్త వహించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు శనివారం చిప్పగిరి మండలం దౌల్తాపూరం గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించారు, సిహెచ్ఓ మాట్లాడుతూ డెంగ్యూ రాకుండా ఉండాలంటే నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కూలర్లు, పాత టైర్లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా ఉండేందుకు దోమతెరలు వాడాలని, శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, డెంగ్యూ వ్యాధి లక్షణాలు తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల మరియు కీళ్ల నొప్పులు, కంటి వెనుక భాగంలో నొప్పి, శరీరంలో దద్దుర్లు, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయని, ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి ప్రమాద కరంగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు, అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు ,ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పార్వతి, ఆశా గీతాంజలి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి

### ఎంపీడీవో అల్లా బకాస్







**చిప్పగిరి, మే, 16,( రిపబ్లిక్ న్యూస్)** ఆరోగ్యకరమైన సమాజం పరిశుభ్రమైన వాతావరణం ప్రతి గ్రామంలో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అల్లా బకాస్ శనివారం స్వర్ణాంధ్ర సత్యాంధ్ర కార్యక్రమంలో ఎస్సీ కాలనీ, ఓసీ కాలనీ లో పర్యటించారు, ప్లాస్టిక్ రహిత మరియు చెత్త లేని గ్రామాన్ని నిర్మిద్దాం అని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలని ప్రజలను సూచించారు, స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు, అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన శ్రామికురాలు జి.రమణమ్మ ను పరమర్శించిన ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, ఏపీఓ బి.జయంతి, డీవీఎంసీ మెంబర్ ఎల్.నాగరాజు

**పాములపాడు మే-16 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులో, భవనాసి వాగులో ఉపాధి హామీ పనిచేస్తూ పాము కాటుకు గురైన శ్రామికురాలు గ్రంధివేముల.రవణమ్మ, భర్త వెంకటస్వామి ల ఇంటి దగ్గరకు ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఏపీవో- బి.జయంతి, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, ఈసీ, టీఏలు, ఎఫ్ఎ లు వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నందు (మేజర్ కెనాల్) భవనాసి వాగులో పూడికతీత పనులుచేస్తుండగా వర్క్ ఐడి 507269 నందు జాబ్ కార్డు నెంబర్ 10063 నందు జి.రవణమ్మ, భర్త జి.వెంకటస్వామి



గల శ్రామికురాలికి పాముకాటు వేయడం జరిగింది. ఆమెకు తక్షణమే ప్రాథమిక చికిత్స అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతము ఆమెకు ఎటువంటి ప్రమాదం లేదని త్వరగా కోలుకుంటుందని అన్నారు. ఆమెకు, కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని, ఏమి కాదు అని, ఏమైనా అవసరమైతే మెరుగైన వైద్యము అందిస్తామని అన్నారు. కనుక మండలంలోని, అన్ని గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ శ్రామికులు విష సర్పాల బారిన పడకుండా, ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తగా పనులు చేయాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏదైనా అనుకోకుండా ఎటువంటి ప్రమాదాలు జరిగినా కూడా ప్రభుత్వం నుండి ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఈసీ ఎం.గౌస్, టి.ఏ లు స్వాములు, ఫయాజ్, శ్రీకాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ జె.లింగస్వామి, ఉపాధి హామీ మెట్లు, కూలీలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాల టాపర్లతో మంత్రి చిట్‌చాట్

### 550 మార్కులపైగా సాధించిన విద్యార్థులకు దిశానిర్దేశం

### "ప్రభుత్వ బడుల నుంచే ఐఏఎస్‌లు రావాలి" -మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీ సత్య సాయి / ధర్మవరం, మే 16,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో శనివారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రత్యేక చిట్‌చాట్ నిర్వహించి, వారి భవిష్యత్ లక్ష్యాలు, ఉన్నత విద్య అవకాశాలు, సివిల్స్ వంటి పోటీ పరీక్షలపై మార్గదర్శనం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 550 మార్కులకు పైగా సాధించడం సాధారణ విషయం కాదు అని ఇది విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల నిబద్ధత ఫలితం అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచుతూ లక్ష్యసాధన దిశగా నడిపిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే రేపటి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి. ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదు అని మంత్రి స్పష్టం చేశారు. సివిల్స్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు సంస్కృతి సేవా సమితి ద్వారా ఉచిత కోచింగ్, వసతి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికైన సాయి గౌతమ్ ను విద్యార్థులకు ఆదర్శంగా పరిచయం చేశారు.
ప్రభుత్వ పాఠశాలలో చదివి కష్టపడి సివిల్స్ సాధించిన ఆయన ప్రయాణం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిగా నిలవాలని మంత్రి అన్నారు. సివిల్స్ సాధించాలంటే కేవలం తెలివితేటలు సరిపోవని, ఏకాగ్రత, క్రమశిక్షణ, నిరంతర శ్రమ అవసరమని మంత్రి సూచించారు. ఇకపై పదో తరగతి నుంచే ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ప్రత్యేక మార్గదర్శకత్వంతో తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన మంత్రి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చాలామంది సాఫ్ట్‌వేర్



ఇంజనీర్ కావాలని చెప్పగా, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, స్పేస్ ఇంజినీరింగ్ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. 99 శాతం మార్కులు సాధించే ప్రతిభ మీలో ఉందిడ ఎందుకు ఒకే రంగానికి పరిమితం కావాలి అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. ఇది కేవలం అభినందన సభ కాదుడ మీ భవిష్యత్తుకు మార్గదర్శక వేదిక కావాలి. మీ భవిష్యత్తు కోసం నేను ఎప్పుడూ అండగా ఉంటా అంటూ మంత్రి విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి మూమెంటోలు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు.

## బేతంచర్ల మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్

**బేతంచెర్ల ప్రతినిధి, మే 16(రిపబ్లిక్ న్యూస్)**
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని పాత బస్టాండ్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మూడో శనివారం కార్యక్రమం సందర్భంగా ,ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన ర్యాలీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ ర్యాలీలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, పట్టణ వ్యాపారస్తులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హానులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం భూమి, నీరు మరియు గాలిని కాలుష్యానికి గురిచేస్తోందని పేర్కొన్నారు. ప్లాస్టిక్



వ్యర్థాలు కాలువలు మూసుకుపోవడం, జంతువులకు హాని కలగడం, ఆరోగ్య సమస్యలు పెరగడం వంటి అనేక అనర్థాలకు కారణమవుతున్నాయని వివరించారు. కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత బేతంచర్ల కోసం మనందరం నడుం బిగించాలి. రాబోయే తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించడం మన బాధ్యత. వ్యాపారస్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, వినియోగదారులను గుడ్డ సంచులు మరియు స్టీల్ బాక్సులు ఉపయోగించేలా ప్రోత్సహించాలి. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ బేతంచర్ల సాధ్యం అవుతుంది, అని తెలిపారు. అలాగే పాత బస్టాండ్ నందు చెత్త బాక్సులను ఏర్పాటు చేయడం జరిగినది.
మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వ్యాపార సంస్థలు పూర్తిగా నిషేధించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రాసిక్యూషన్ నమోదు చేసి, జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ తస్లీమా, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ మధు మరియు సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఆసుపత్రిలో మైక్రోటామ్ పరికరం కోసం తన ఎంపీ నిధుల నుంచి రూ.9 లక్షలు కేటాయించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు








**కర్నూలు ప్రతినిధి, మే 16(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రిలో మైక్రోటామ్ పరికరం కోసం తన ఎంపీ నిధుల నుంచి రూ.9 లక్షలను కేటాయిస్తున్నట్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. నగరంలోని బ్లడ్ బ్యాంక్ ఆవరణంలో దాదాపు ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న తలసేమియా రక్త మార్పిడి కేంద్రానికి రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్ గుప్త తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూలులో తల సేమియా కేంద్రం నెల కొల్పడం శుభపరిణామని తెలిపారు. మంత్రి భరత్ కుటుంబం ఆర్థిక సహాయంతో నిర్మించ తలపెట్టిన 20 పడకల టి జి వి భవన్ తల సేమియా కేంద్రం ఆంధ్రప్రదేశ్ కే కాకుండా కర్ణాటక , తెలంగాణ రాష్ట్రము ల లో తల సేమియా జబ్బు కు గురి అయిన వారికి ఎంతో ఉపయోగపడుతున్నారు.. ఈ కేంద్రం ద్వారా జబ్బు పడ్డ వారికి మళ్లీ మళ్లీ రక్తం అందించి వారి జీవన కాలం పొడిగించడం జరుగుతుందన్నారు. కర్నూలు అభివృద్ధే పరమావిధిగా ఎం.పీ. గా తాను కూడా కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ , డి ఎం హెచ్ ఓ కామేశ్వర ప్రసాద్ , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవిందరెడ్డి , ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కె.వి.సుబ్బారెడ్డి , మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు రామచంద్రారావు , శ్రీనివాసులు , కుమారస్వామి రెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

### సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం

**దేవనకొండ మే 16( ప్రజారిపబ్లిక్ న్యూస్):-**
పేదలకు పెనుబారం కానున్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి ఎం అశోక్ లు డిమాండ్ చేశారు
కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ మరియు గ్యాస్ పై పెంచిన ధరలకు నిరసనగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయా సంఘాల కార్యకర్తలు స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి స్థానిక బస్టాండ్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న పేదలు, మధ్యతరగతి వర్గ ఆర్థిక పరిస్థితికి మరింత తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలు ఉన్నాయని కార్పొరేట్ సంస్థల అధిపతుల సేవలో తరించే కేంద్ర ప్రభుత్వం పేదల జేబులో కు చి పొడుస్తుందని విమర్శించారు పేదల కష్టార్జితాన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని విమర్శించారు




ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్ డీజిల్ ధరలుభారీగా పెంచుతూ ప్రజల పై పెనుబారం వేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు
మాయమాటల తో ప్రజలను ఎల్లాకాలం మోసం చేయలేరని ఎప్పుడో ఒకసారి ప్రజలు వారి నిజస్వరూపం తెలుసుకుంటారని పేర్కొన్నారు, పెట్రోల్ డీజిల్ ధరలు కేవలం రవాణా రంగం మీదే కాకుండా ప్రజల జీవన అవసరాలపై తీవ్ర ప్రభావం చెప్తుందని పేర్కొన్నారు రష్యా నుండి చౌకగా వచ్చేటువంటి ఆయిల్ కొనుగోలు కాదని పెద్ద ఎత్తున సుంకాలతో కూడిన అమెరికా ఆయిల్ ను కొనుగోలు చేయడంలోనే కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలుస్తుందని పేర్కొన్నారు ఎన్నికలు అయిన వెంటనే ఇంత భారీగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం చూస్తుంటే ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా పెట్టుబడిదారుల ప్రభుత్వమా ప్రజలు ఆలోచించాలని వారు అన్నారు
పెరిగే ధరల వల్ల రవాణా రంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని వీటివల్ల ఆటోలు, నాలుగు చ
చక్రాల గూడ్స్ బండ్లు ,లారీలు నమ్ము కొని బ్రతుకుతున్న వారి
పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుందని ప్రభుత్వం తక్షణమే పెరిగిన ధరలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నాగేంద్ర,రామాంజనేయులు, బలరాముడు, రాయుడు, రాముడు,మహేష్,పాండు తిమ్మప్ప,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు...

# ప్లాస్టిక్‌కు చెక్

## స్వచ్ఛ నంద్యాలకై వినూత్న కార్యక్రమం

**1 కేజీ ప్లాస్టిక్ ఇస్తే..చక్కెర, సేమియా, గుడ్ల బహుమతి -రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు : మంత్రి ఫరూక్ హెచ్చరిక**

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై కఠిన చర్యలు : కలెక్టర్ రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, మే 16 (రిపబ్లిక్ న్యూస్):**
పరిశుభ్రమైన నంద్యాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, స్వచ్ఛత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ మార్కెట్ బజార్ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితోపాటు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ స్వయంగా పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నంద్యాల నియోజకవర్గాన్ని పరిశుభ్రత, పచ్చదనంలో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారులు చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని సూచించారు. "స్వచ్ఛఆంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి ఇంటి బాధ్యతగా భావించాలని, ప్రజల సహకారం లేకుండా ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు" అని మంత్రి పిలుపునిచ్చారు.



### ప్లాస్టిక్ ఇస్తేడ నిత్యావసరాల బహుమతి

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు వినూత్నంగా ఏర్పాటు చేసిన "వేస్ట్ ప్లాస్టిక్ మార్పిడి కేంద్రం"ను మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ప్లాస్టిక్ కవర్లను కాల్చడం, ఖాళీ ప్రదేశాల్లో పడేయడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో ప్రజలు 1 కిలో ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేస్తే 1 కిలో చక్కెర లేదా 1 కిలో బాంబినో సేమియా లేదా 6 కోడి గుడ్లను ప్రోత్సాహకంగా అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పట్టణ ప్రజలకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా చక్కెర, సేమియా



ప్యాకెట్లను పంపిణీ చేశారు.

### చెత్త పారబోసేవారిపై కఠిన చర్యలు

వ్యాపారులు రాత్రివేళల్లో దుకాణాల చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి పట్టణం కలుషితమవుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్న ఈ పరిస్థితులను నివారించేందుకు సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టి, ట్రాఫిక్ మరియు సివిల్ పోలీసుల సహకారంతో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ట్రేడ్ లైసెన్సులు కూడా రద్దు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, కాగితం వంటి వ్యర్థాలను సేకరించే పేదలకు ఇది ఉపాధి అవకాశంగా మారుతుందని, వారు సేకరించిన వ్యర్థాలను అందజేస్తే ఉపాధితో పాటు పోషకాహార పదార్థాలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో కఠినత్వం అవసరమని, చట్టాల పట్ల ప్రజల్లో బాధ్యత పెంపొందించేందుకు పెనాల్టీలు తప్పనిసరి అని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ చురుకుగా పనిచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని మంత్రి అభినందించారు. పిల్లల్లో కూడా స్వచ్ఛతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు - కలెక్టర్

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రతి గ్రామం, ప్రతి వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు "స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వివిధ థీమ్స్‌తో 16 విడతలు పూర్తి కాగా, 17వ విడతలో పూర్తిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఇప్పటికే హోల్‌సేల్ వ్యాపారులు, దుకాణదారులకు అడ్వైజరీ నోటీసులు జారీ చేశామని, ఇకపై దశలవారీగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదట అవగాహన కల్పిస్తామని, ఆ తరువాత కూడా మార్పు లేకుంటే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. "మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను కూడా అంతే బాధ్యతతో కాపాడుకోవాలన్నారు. ప్రతి పౌరుడిలో సివిక్ సెన్స్ పెరిగితే నంద్యాలను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది" అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ మార్పిడి కేంద్రాలను మున్సిపల్ కార్యాలయం, జీజీహెచ్ ఆసుపత్రి, గాంధీచౌక్ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని, ప్రజలు రోడ్లపై లేదా కాలువల్లో ప్లాస్టిక్ వేయకుండా ఈ కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. దుకాణదారులు, వ్యాపారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా ముందుకు వస్తే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నంద్యాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఆటోనగర్ భూముల వ్యవహారంపై సమగ్ర పరిశీలనకు ఆదేశాలు

**ప్లాట్ల కేటాయింపులు, భూ యాజమాన్యం, రిజిస్ట్రేషన్ వివరాలపై స్పష్టతకు చర్యలు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, మే 16 రిపబ్లిక్ న్యూస్**
నంద్యాల పట్టణంలోని ఆటోనగర్ భూముల వ్యవహారానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేసి స్పష్టత తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆటోనగర్ భూముల విషయంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆటోనగర్‌కు సంబంధించిన భూముల మొత్తం విస్తీర్ణం, ప్లాట్ల కేటాయింపులు, యాజమాన్య హక్కులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించి స్పష్టమైన నివేదికలు సమర్పించాలని అధికారులను సూచించారు. ఆటోనగర్ పరిధిలో మొత్తం ఎంత భూమి ఉందో, ఎవరెవరికి ప్లాట్లు కేటాయించబడ్డాయో, ఏ విధానంలో కేటాయింపులు జరిగాయో, ప్రస్తుతం ఆ భూముల స్థితి ఏమిటో పూర్తి వివరాలతో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గతంలో జరిగిన సబ్‌డివిజన్లు, రిజిస్ట్రేషన్లు, భూ యాజమాన్య మార్పులపై కూడా లోతైన పరిశీలన చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఏపీఐఐసిద్వారా కేటాయించబడిన భూముల వివరాలు, ఈటీఎస్ హాస్పిటాలిటీ పేరిట రూపొందిన ప్రతిపాదనలు, రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం నమోదైన ప్లాట్ల వివరాలు, నిషేధిత జాబితాలో ఉన్న భూముల పరిస్థితి వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా భూముల డిక్లరేషన్ ప్రక్రియ ఎలా నిర్వహించబడింది, రిజిస్ట్రేషన్‌లు ఏ విధంగా జరిగాయి, అసలు భూముల యాజమాన్యం ఎవరిదనే అంశాలపై స్పష్టత తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆటోనగర్ భూముల వ్యవహారంలో ఉన్న సమస్యలను అన్ని కోణాల్లో పరిశీలించి, అవసరమైన సవరణలు మరియు తదుపరి చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో చేపడతామని కలెక్టర్ సూచించారు.

# ముస్లిం పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ అవకాశాలు

**తాలీమ్ - ఏ - హునర్ టాలెంట్ టెస్ట్‌కు నంద్యాలలో విస్తృత ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 16 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ముస్లిం పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించేందుకు ఈనెల 17వ తేదీ నిర్వహిస్తున్న "తాలీమ్ ఏ హునర్ ఎడ్యుకేషన్ మిషన్ టాలెంట్ టెస్ట్" పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు 10వ తరగతి ఉత్తీర్ణులైన ముస్లిం పేద విద్యార్థులు అర్హులని, ముఖ్యంగా 450 మార్కులకు పైగా సాధించిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అలాగే సి బి ఎస్ సి ఈ, ఐ సి ఎస్ సి ఈవంటి పరీక్షల్లో 75 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అందిన దరఖాస్తులలో ప్రతిభ ఆధారంగా కేవలం 250 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఐఐటీ, జేఈఈ, నీట్, ఎంసెట్ లకు ఉచిత కోచింగ్‌తో పాటు ఉచిత వసతి సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నుంచి దాదాపు 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. చివరి తేదీ అనంతరం దరఖాస్తు చేసుకున్న కొంతమంది విద్యార్థులు కర్నూలు, డోన్ తదితర కేంద్రాలను కూడా ఎంపిక చేసుకున్నారని చెప్పారు. పరీక్ష ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని, విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10వ తరగతి సిలబస్ ఆధారంగా మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్ అంశాలపై ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో 240 మంది విద్యార్థులు, శ్రీనివాస్ సెంటర్‌లోని నేషనల్ డిగ్రీ కాలేజ్‌లో 450 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లు, అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలని, పరీక్షను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎరువుల అక్రమాలపై కలెక్టర్ సీరియస్

**జిల్లాలో 15 ఎరువుల దుకాణాల లైసెన్స్‌లు సస్పెండ్.. స్టాక్, ఈ-పాస్ నమోదు తప్పనిసరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 16)**
కర్నూలు జిల్లాలో ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరించారు. ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని, స్టాక్ రిజిస్టర్, ఈ-పాస్ వివరాలు సక్రమంగా నిర్వహించాలని దుకాణ యాజమాన్యాలను ఆదేశించారు.

నగరంలోని పాత బస్టాండ్ సమీపంలోని సూర్య ట్రేడర్స్, బంగారుపేటలోని శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా నిల్వలు, విక్రయ రికార్డులు, రైతులకు సరఫరా విధానాన్ని పరిశీలించిన అనంతరం రికార్డుల్లో ఉన్న స్టాక్‌కు గ్రౌండ్‌లో ఉన్న స్టాక్‌కు తేడా కనిపించడంతో శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణం లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఎరువు కొనుగోలు చేసిన వెంటనే బిల్లు జారీ చేయాలని, అదే వివరాలను స్టాక్ రిజిస్టర్‌తో పాటు ఈ-పాస్ యంత్రంలో కూడా నమోదు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు యూరియా విక్రయించిన తర్వాత వారి ఫోన్ నంబర్లు నమోదు చేయడం తప్పనిసరి అన్నారు.



జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 15 ఎరువుల దుకాణాల లైసెన్స్‌లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గత మూడు సంవత్సరాల సగటు అమ్మకాలతో పోల్చితే ఈ సమ్మర్ సీజన్‌లో అధికంగా యూరియా విక్రయాలు జరుగుతున్న దుకాణాలను "హాట్‌స్పాట్ అవుట్‌లెట్లు"గా గుర్తించి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మార్చి, ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా సాగు తక్కువగా ఉండే సమయంలో కూడా కొన్ని దుకాణాల్లో యూరియా అమ్మకాలు అసాధారణంగా పెరగడంపై అధికారులు దృష్టి సారించినట్లు చెప్పారు. గతంలో ఒకటి లేదా ఒకటిన్నర టన్నుల మేర మాత్రమే అమ్మకాలు జరిగిన చోట భారీ వ్యత్యాసాలు నమోదవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.యూరియా అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా నిరంతర తనిఖీలు కొనసాగుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు విక్రయించిన ప్రతి ఎరువు సంచిని ఈ-పాస్‌లో నమోదు చేయాలని, రైతుల ఆధార్ నంబర్, ఓటీపీ లేదా వేలిముద్ర ధృవీకరణ ద్వారా మాత్రమే విక్రయాలు జరగాలని స్పష్టం



చేశారు.

కొన్ని దుకాణాలు ఫిబ్రవరిలో జరిగిన విక్రయాలను ఏప్రిల్‌లో ఈ-పాస్‌లో నమోదు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఆలస్యంగా విక్రయాలు నమోదు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో గత మూడు సంవత్సరాల సగటు విక్రయాలతో పోల్చి ఈ నెలలో అధికంగా యూరియా అమ్మకాలు జరిగిన దుకాణాలపై సమగ్ర "యాక్షన్ టేకెన్ రిపోర్ట్" సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు మండల వ్యవసాయ అధికారి రుఫస్ తదితరులు పాల్గొన్నారు.

# జలధార-జలహారతి కార్యక్రమ పనులను జూన్ 30 లోపు పూర్తి చేయండి

**నీటి సంరక్షణకు సమగ్ర కార్యాచరణ.. మైక్రో బేసిన్ ప్లాన్లతో భూగర్భ జలాల పెంపు**

**జిల్లా కలెక్టర్ జి రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, మే 16 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో చేపట్టిన "జలధార-జలహారతి" కార్యక్రమ పనులను నిర్దేశిత గడువు జూన్ 30 లోగా పూర్తి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జల ధార జల హారతి బ్రోపతి పురోగతి పనులపై ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలధార-జలహారతి" కార్యక్రమం కింద జిల్లాలో మొత్తం 2223 పనులు మంజూరుకాగా, వాటిలో ఇప్పటికే 2005 పనులు గ్రౌండింగ్ పూర్తి చేసుకున్నాయని, ఇంకా ప్రారంభం కాని 177 పనులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మంజూరైన పనుల గ్రౌండింగ్ మరియు పూర్తిస్థాయి అమలులో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఇదే ఉత్సాహంతో పనులను వేగవంతం చేసి జూన్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల అమలులో గరిష్ట స్థాయిలో ఉపాధి కూలీలను వినియోగించుకోవడంతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని సూచించారు. అధిక వర్షపాతం నమోదై చెరువులు నిండిన ప్రాంతాల నుంచి అదనపు నీటిని, నీటి కొరత ఉన్న ప్రాంతాలకు మళ్లించేలా వాగులు, వంకలు, కాలువలను పూడికతీత చేసి నీటి వనరుల సమర్థ వినియోగానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ట్యాంకులు నిండే విధంగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న 330 ట్యాంకుల ఆధారంగా భూగర్భ జలాల మట్టం పెంపుదలకు మైక్రో బేసిన్ వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు."జలధార-జలహారతి" కింద చేపట్టిన పనుల ప్రభావాన్ని కొలిచే విధానాన్ని త్వరలోనే ఖరారు చేసి, వాటి ఫలితాలను సమగ్రంగా అంచనా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అనుసంధానం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను గుర్తించి అన్నమయ్య జిల్లా తరహాలో ప్రెజెంటేషన్ రూపంలో రూపొందించాలని సూచించారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలతో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com